# బాప్తిస్మము మరియు ''నూతన జీవము''

> ''క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలుపొందుటకై ఆయనతోకూడ పాతిపెట్ట బడితిమి'' (రోమా 6:3, 4).

రోమా 6:1–7ను అర్థం చేసికొనడానికిగాను, ఈ వచనాల వద్దకు నడిపించిన పౌలు ఆలోచనలను అర్థం చేసికొనవలసియుంటుంది. 1నుండి 3 అధ్యాయాలవరకు క్రీస్తులేని అన్యజనులు, మరియు యూదుల స్థితిని పౌలు చర్చించుచుతూ వచ్చాడు.

అన్యజనులు సమస్త విధములైన దుష్టత్వంతోను, పాపంతోను జీవించుచున్నారు. దానిలో ఎక్కువ భాగం యూదులకు హేయంగా ఉంది. వారు విగ్రహారాధకులు, లైంగికమైన అవినీతిపరులు, మరియు అనీతిమంతులునైయున్నారు (1:24–32).

యూదులు సహితం అంతకంటే ఎక్కువ శ్రేష్ఠులుగా లేరు. ఎందుకంటె వారు కూడా ఆలాటి అలవాట్లలో చిక్కుకున్నవారే (2:1). వారి ఆత్మ సంబంధమైన క్షేమం కొరకు, వారు సున్నతి మీదను తమకు ధర్మశాస్త్రముందన్న ధీమా మీదను ఆధారపడ్డారు (2:17, 25). ధర్మశాస్త్ర ప్రమాణాన్ని అనుసరించిగాని లేదా సున్నతి భావాన్ని అనుసరించినవారు కాక, వేషధారులుగా బ్రదుకుతున్నారు. అన్యజనులవలె వారును పాపులు (3:9, 10, 23).

వారు చేసిన క్రియలు వారిని రక్షించేదానికి బదులు, వారి క్రియలే వారికి శిక్ష విధిస్తున్నాయి (2:5–13). అందరు పాపం చేశారు గనుకనే అటు అన్యజనులుగాని యిటు యూదులుగాని తమ క్రియలవలన తమ్మును తాము రక్షించుకొనలేరు, ఎందుకంటే వారందరు పాపులే (3:9, 10, 23) అసంపూర్ణమైన క్రియలతో కన్పించారు. తమ క్రియలమీద తాము ఆధారపడడానికి వీలులేదు (4:1–8), అవి చెడ్డ క్రియలతో నిండియున్నాయి. దానికి బదులు వారి రక్షణ కొరకు దేవుని కృపను సాధ్యం చేసిన క్రీస్తు కార్యం మీద వారు నమ్మికయుంచవలసి ఉన్నారు (5:1, 2).

ఈ కృపను ధర్మశాస్త్రం ప్రసాదించలేదు. అయితే, దానిక్రింద ఉన్నవారిని పాపంలో నిలిపి అది తొలిగిపోయింది (3:20; 5:20, 21). అన్యజనుల స్థితి ఏమీ మేలుగా లేదు. ఎందుకంటే, ప్రకృతి సంబంధమైన మార్గాలైన – గమనించడం, అనుభవం అనేవాటి ద్వారా పొందిన దేవుని చిత్తాన్ని గూర్చిన జ్ఞానాన్ని, వారు అతిక్రమించినవారై పాపులయ్యారు (1:21; 2:14, 15). అటు యూదులు యిటు అన్యజనులు కూడా అనీతిమంతులయ్యారు. వారు జీవించిన పరిస్థితుల్లో ఉన్న నైతిక ప్రమాణాలను వారు ఉల్లంఘించారు. క్షమాపణ సాధ్యం చేయడానికి గాను, దేవుడు

– క్రీస్తు ద్వారా – కృపను యేర్పాటు చేశాడు. అందులో వారి పాపములు, అపరాధములను కప్పివేయడానికిని నీతిని, నీతిమంతులుగా తీర్చడానికిని కృప ప్రసాదించాడు (5:20, 21).

## ''కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా'' (6:1)

''కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా?'' (6:1బి) అనే ప్రశ్న క్షమింపబడిన వారి మనస్సుల్లో ఒకవేళ లేచియుండవచ్చు. ఆమె, ఆమె భర్త ఏదైన ఆర్థిక యిబ్బందులను ఎదుర్కోవలసి వస్తే, వారికి ఋణ బాధలు లేకుండ తాను చెల్లిస్తానని క్రొత్త పెండ్లి కూతురు యొక్క పిన తండ్రి మాట యిచ్చాడట. పై దాన్ని దీనితో పోల్చవచ్చు. ఆమె తన భర్తతో మాట్లాడింది; ఆర్థికపరమైన ఏ అక్కర వారికుండనవసరం లేదనే నిర్ణయానికి వారు వచ్చారు. అయితే వారి స్తోమతకు మించి – ఎక్కువ ఖరీదైన కారు, క్రొత్త యిల్లు, ఖరీదైన దుస్తులు, ఆభరణాలవంటి సొత్తులపై వారు దుబారాగా ఖర్చుపెట్టకూడదు. పినతండ్రి ధనవంతుడైనా, యిలా ఖర్చుపెట్టి పెద్ద అప్పు చేసినట్లయితే, అతని దాతృత్వాన్ని, సదుద్దేశాన్ని దుర్వినియోగించినట్లవుతుంది. అలా చేయతగదు.

అలాగే, ఆయన కృప మన పాపాలను కప్పుతుందని దేవుడు వాగ్దానం చేశాడు. అయితే పాపపు ఆచరణలకు సమర్పింపబడి జీవించేలా ప్రోత్సహించడానికి అది ఉద్దేశింపబడ లేదు. అట్టిది కృప యొక్క ఉద్దేశం కాదు. బాప్తిస్మమందు ఆత్మ సంబంధమైన తగిన జోక్యము నూతన స్వభావాన్ని తీసికొని రావలసి ఉందని పౌలు బోధించాడు. క్రీస్తు కొరకు నూతన జీవితానికి క్రైస్తవుడు సమర్పించుకోవాలి. కృపమీద ఆధారపడినందున పాపములో అతడు కొనసాగకూడదు సుమీ.

## ''ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమి'' (6:3, 4)

### బాప్తిస్మము క్రొత్త జన్మ

కృపను దుర్వినియోగం చేయడం తగదని బాప్తిస్మంపై పౌలు తీర్పును చేయడం కొందరు వింతగా తలంచవచ్చు (రోమా 6:1–7). బాప్తిస్మము ఆత్మ సంబంధమైన సంబంధాలు లేని ఒక కర్మ మాత్రమే అయ్యుంటే, పాప జీవితపు అంతానికి బాప్తిస్మం ఏ వివాదము చేయగలిగేదికాదు. ఏదియెలాగున్నా, బాప్తిస్మమనేది కేవలం దేవునికి విధేయతను కనుపరచే భౌతికమైన చర్యకంటె మించినదై, ఆత్మసంబంధమైన జీవితాన్ని మార్చే అనుభవంతో కూడినదై ఉన్నట్లయితే, బాప్తిస్మాన్ని నూతన జన్మ వెంబడించాలనే పౌలు యొక్క వాదన చట్టరీత్యా చెల్లునదై ఉంటుంది – అది అలాటిదే.

ఆయన మరణంలోనికి బాప్తిస్మం పొందడంచేత, బాప్తిస్మమందు ప్రభువైన యేసుతో సంబంధం గలవారమైయుంటాం (రోమా 6:3). క్రీస్తు సిలువ మరణంతో ఆయన తన భౌతిక జీవితాన్ని అంతం చేశాడు – అయితే భౌతిక జీవితంలోనికి క్రొత్తగా ప్రవేశించడానికే. ఆత్మ సంబంధమైన భావంలో, మన గత పాప జీవితం అంతరించి, నూతన ఆత్మ సంబంధమైన జీవితం

ఆరంభించవలసిన గడియ, కార్యము బాప్తిస్మమైయుండాలి. పాపి నీటిలోనికి కేవలం భౌతికంగా ప్రవేశించి, అదే పాపిగా నీటిలోనుండి బయటికి వచ్చేదానికి బదులు ప్రాచీన పాపపు జీవితాన్ని చంపివేసి నూతన ఆత్మసంబంధమైన జీవితంలో ప్రవేశించాలని పౌలు భావిస్తాడు. ఎందుకంటె, మనము క్రీస్తు ప్రభువు యొక్క మరణ పునరుత్థానాలలో పాలుపొందాం.

పౌలు బాప్తిస్మాన్ని కేవలం ఒక చిహ్నం కంటె మిన్నగా చూచాడు. డగ్లస్ మూ యిలా వ్రాశాడు,

> బాప్తిస్మమందు యిమిడియున్న – ముంచడం, లేపడం అనే వాస్తవమైన భౌతిక కదలికలు (నీళ్లలోనికి వెళ్లి నీళ్లనుండి వెలుపలికి రావడం) – గురుతులుగా ప్రాముఖ్యత యివ్వబడినట్టు రోమా 6లోగాని, లేక (క్రొత్త నిబంధనలో) ఎక్కడేగాని ఏ రుజువు లేదు. రోమా 6లోని కేంద్రీకరణ, తప్పక బాప్తిస్మమనే **కర్మ** మీద కాదు, కేవలం బాప్తిస్మమనే **సంఘటన** మీదనే.[1]

ఆండెర్స్ నిగ్రెన్ అంగీకరించాడు:

> బాప్తిస్మం పొందినవాడు నీళ్లలో ముంచబడినప్పుడు, ఆ కార్యము ''క్రీస్తుతో'' సమాధి చేయబడడాన్ని సూచిస్తుంది; మరియు అతడు నీటినుండి తిరిగి పైకి వచ్చినప్పుడు, అది ''క్రీస్తుతో'' పునరుత్థానం పొందిన దానిని సూచిస్తుంది. ఆ కారణాన్ని బట్టి, బాప్తిస్మాన్ని గూర్చి పౌలు యొక్క భావన చిహ్నముగానున్నట్టు ఒకడు వర్ణించ బూనుకుంటే, అది బొత్తిగా తప్పుడు వ్యాఖ్యానమైయుంటుంది. సాధారణంగా ఆ మాట ఆ భావంతో వినియోగింపబడుతుంది. ఎందుకంటె, పౌలు ప్రకారం బాప్తిస్మమందు మనం వాస్తవాలతో పని కలిగియుండాలిగాని చిహ్న సంబంధమైన ప్రాతినిధ్యాలతో కాదు. బాప్తిస్మం దేనికి గురుతులుగా నిలుస్తుందో అది నిజంగా **జరుగుతుంది,** మరియు ఖచ్చితంగా బాప్తిస్మం ద్వారానే.[2]

ఈ విధంగా బాప్తిస్మం మనలను క్రీస్తులోనికి, అతనికి సంబంధించిన మరణమునకు చేరుస్తుంది.

### నూతన జీవమును గూర్చిన మూడు ప్రశ్నలు

రోమా 6:1–3లో అభ్యుదయావంతమైన మూడు ప్రశ్నలను అడుగుతున్నాడు. (1) ''కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా?'' (1బి వ.); (2) ''పాపము విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఏలాగు దానిలో జీవించుదుము?'' (2బి వ.); (3) ''క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా?'' (3 వ.).

మొదటి ప్రశ్నకు ''అట్లనరాదు!'' అని పౌలు జవాబిచ్చాడు. కృప వారి పాపములను కప్పునని కనిపెట్టుతూ, క్రైస్తవులు పాపమందు కొనసాగకూడదని ఆ వాక్యంలోని భావం. పౌలు యొక్క ప్రశ్న శాస్త్రీయమైనది; వారికి జవాబు తెలియదు గనుక దానిని అతడు వివరించాలని కాదు. అయితే, బాప్తిస్మమందలి వారి అనుభవాన్ని అతడు ప్రత్యేకించి తెలుపుతున్నాడు. అతడు చెప్పేది వారికి అంతకు ముందే అర్థమైయుండాలి.

పౌలు రెండవ ప్రశ్న దాని జవాబును అదే యిస్తుంది. మనం పాపము విషయమై చనిపోయిన

వారమైయుంటే, దానిలో యికను ఎంత మాత్రమును జీవింపము.

మూడవ ప్రశ్నకు ప్రత్యుత్తరంలో, – క్రీస్తులోనికి బాప్తిస్మం పొందడంచేత – ఆయన మరణంలోనికి మనం ప్రవేశిస్తాం – అప్పుడు పాపం విషయంలో మనం చనిపోవడం సంభవిస్తుందని పౌలు జవాబిచ్చాడు. ఆ మరణంనుండి మనం లేపబడినందున, పాపపు అలవాట్లనుండి విడిపింపబడినవారమై, నూతన జీవితంలోనికి నడువవలసిన వారమైయున్నాం.

''చనిపోయిన'' (2, 7, 8), ''మృతులు'' (11, 13 వచనాలు), ''మరణము'' (4 వ.) అనేవాటిని ఉపయోగించడంలో మన పాపపు గతంనుండి వదలుకొన్న ఫలితం రావాలని పౌలు భావం. ఒక దానియెడల ''చనిపోయి,'' ''మృతులై,'' ''మరణించడం చేత,'' గతంలో మనలను స్వాధీనంలో ఉంచుకొన్న పాపము యొక్క బలము (రోమా 7:4; గలతీ. 2:19; కొలస్సీ. 2:20, 3:3–5; 1 పేతురు 2:24) వెళ్లిపోవాలి. ''పాపము విషయమై చనిపోయాం'' అని పౌలు 2వ వచనంలో వ్రాశాడు: ''ఎప్పుడు అది ఎలా జరిగింది? అపొస్తలుని ప్రకారం, బాప్తిస్మంనందు, దాని ద్వారా అది సంభవించింది.''[3]

పాపము విషయంలో చనిపోవుటయందు గల ఉద్దేశం పాప జీవితాన్ని అంతరింపజేసి, నూతన జీవితాన్ని, అంటే నీతి జీవితాన్ని ఆరంభించడం (రోమా 6:4). మనం బాప్తిస్మం పొందినప్పుడు, క్రీస్తు యొక్క మరణ పునరుత్థానముల సాదృశ్యంలో ఆత్మ సంబంధంగా పాలుపొందుతాం. తన పునరుత్థానం ద్వారా క్రీస్తు భౌతికమైన సరిక్రొత్తదనంలో ప్రవేశించినట్టే, బాప్తిస్మం ద్వారా ఆత్మ సంబంధమైన సరి క్రొత్తదనంలోనికి మనమును ప్రవేశిస్తాం (రోమా 6:5).

ఈ రూపాంతరము కలగడానికి కారణమేమంటే, బాప్తిస్మమందు – ''మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడ సిలువ వేయబడెనని యెరుగుదుము'' (రోమా 6:6). పౌలు మన గత స్వభావంలోని కొంత భాగాన్ని మాత్రమే తొలగించాలని కోరడం లేదు. మన గత స్వభావమంతా క్రీస్తుతో సిలువ వేయాలని కోరాడు. పాపములనుండి తొలిగిపోవడమే దీని తుది ఫలితాంశం (రోమా 6:7). పాపము విషయమై మృతులమై యుండడంవలన పాప దాస్యమునుండి, పాపపు ప్రభుత్వంనుండి, పాపపు అలవాటునుండి మనం స్వతంత్రులముగా చేయబడతాం. బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడి లేపబడడంలో క్రీస్తుతో ఆత్మ సంబంధంగా మనం జోక్యం కలిగియున్నప్పుడు యిదంతా జరుగవలసి ఉంది.

పాపము విషయమై చనిపోయి నీతి విషయమై జీవించడం అనేది కేవలం బాప్తిస్మమనే కార్యమును బట్టియే జరుగదు, కాని ఆ కార్యంతో హృదయపు ప్రతిస్పందన వల్ల అది జరుగుతుంది. ''మీరు పాపమునకు దాసులై యుంటిరిగాని యే ఉపదేశ క్రమమునకు మీరు అప్పగింపబడితిరో, దానికి హృదయ పూర్వకముగా లోబడినవారై, పాపమునుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి; ఇందుకు దేవునికి స్తోత్రము'' (రోమా 6:17, 18).

## ''మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు'' (6:6, 7)

పాపమునుండి విడిపింపబడి అనడంలో పాపక్షమాపణ పొంది అన్నట్టు పౌలు మాట్లాడలేదు.

బాప్తిస్మంతో జతకూడియున్న ఆశీర్వాదములలో అది ఒకటైయున్నమాట వాస్తవమే (అపో. 2:38; 22:16). పాపము యొక్క ప్రభుత్వమునుండియు, దాస్యమునుండియు మనం విడిపింపబడినందున, క్షమాపణ కొరకు దేవుని కృపమీద ఆధారపడి, పాప సంబంధమైన అలవాట్లలో మనం కొనసాగకూడదు అని చూపడమే రోమా 6:1–4నందు అతని ఉద్దేశమైయుంది. క్రైస్తవుడు పాపములో నివసించడం అసాధ్యమని అతడు చెప్పలేదు. అయితే పాపము చేయడమనేది మన నూతన జీవితానికిని, నూతన స్వతంత్రానికిని విరోధమైనది అని అతడంటున్నాడు. మనం నూతన జీవితం జీవించాలి ఎందుకంటే బాప్తిస్మం పొందడంవలన క్రీస్తుతో కూడ పాపం విషయంలో చనిపోవడానికి నూతన జీవితంలోనికి మనం ప్రవేశించిన వారమైయున్నాం. ప్రాచీన పురుషుడు సిలువ వేయబడాలి; పాప శరీరము నిర్ధకం కావాలి, మనమికను పాపమునకు దాసులం కాకుండాలి (రోమా 6:6).

దీనిని బట్టి మనము, ''పాపము విషయమై మృతులముగాను, దేవుని విషయమై క్రీస్తుయేసు నందు సజీవులుగాను'' ఎంచుకోవాలి (రోమా 6:11). శరీరము దురాశలకు లోబడునట్లుగాను పాపమునకు దాసులమగునంతగాను పాపము మనమీద యజమాని కాకుండ మనం జాగ్రత్తపడాలి (రోమా 6:12).

మనం పాపంలో జీవించినట్లయితే, మనం పాపానికి దాసులమౌతాం (రోమా 6:16). పాపపు దాస్యంనుండియు, యాజమాన్యంనుండియు విడిపింపబడినవారము గనుక, మనం నీతికి దాసులమైయుండాలి (రోమా 6:13, 16, 19, 22). కృపయొక్క క్షమింపబడే మేలు క్రింద ఉన్నామేగాని ధర్మశాస్త్రానికి లోబడలేదు అనేది వాస్తవం (రోమా 6:15), పాపమునుండి విడిపిస్తుంది గాని పాపం చేయడానికి స్వతంత్రులనుగా చేయలేదు. పాపమును లోబరచుకుంటుందే గాని అది స్వాతంత్ర్యమిచ్చేది కాదు (యోహాను 8:34). ఈ హేతువును బట్టి, మనమికను పాపము చేయకుండ, పాపమునకు మృతులముగాను నీతియందు సజీవులంగాను నిలిచియుండాలి. హృదయపూర్వకంగా లోబడడాన్ని బట్టి, మనం బాప్తిస్మం పొందినప్పుడు పాపమునుండి విడిపింపబడినవారమై యున్నాం (రోమా 6:4–6, 17, 18).

## సంగ్రహం

మన పాత జీవితం అంతరించి క్రొత్త జీవితం ఆరంభించడంలో ఈ లేఖన భాగమందు పౌలు బాప్తిస్మాన్ని కేంద్ర బిందువుగా చేశాడు. హృదయపూర్వకంగా క్రీస్తు మరణ పునరుత్థానాలలో దానికి సంబంధం కలిగియున్నందున యిది లభిస్తుంది. బాప్తిస్మము దానంతట అదే ఈలాటి రూపాంతరాన్ని కొనిరానక్కరలేదు. ఏదియెలాగున్నా, బాప్తిస్మమనే కార్యమందు క్రీస్తు యేసు యొక్క మరణ పునరుత్థానములయందు ఆత్మ సంబంధంగా కలిసియున్నప్పుడు, ఈలాటి రూపాంతరం కలుగుతుందని, పాత జీవితం అంతరించి, నూతన జీవితం ఆరంభమౌతుందని గ్రహించాలి.

సూచనలు

[1]Douglas J. Moo, *The Epistle to the Romans,* The New International Commentary of the New Testament, gen. eds. Ned B. Stonehouse, F. F. Bruce, and Gordon D. Fee (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1996), 362. (Emphasis his.) [2]Anders Nygren, *Commentary on Romans,* trans. Carl C. Rasmussen (Philadelphia: Muhlenberg Press, 1949), 233. (Emphasis his.) [3]Ibid., 234.

## పాతిపెట్టబడి లేపబడడం (6:4)

బాప్తిస్మమందు క్రీస్తుతో కూడ పాతిపెట్టబడి, లేపబడడంలో గుప్తమైయున్న విషయమేమి? నీళ్లలోనికి దించబడి నీళ్లలోనుండి లేపబడినప్పుడు బాప్తిస్మమనే కార్యం సంపూర్తి చేయబడుతుంది. ఎవరెట్ ఎఫ్. హారిసన్ చేసిన వ్యాఖ్యానంతో ఎక్కువమంది రచయితలు ఏకీభవిస్తారు: ‘‘విదితంగా, [పౌలు రోమా 6లో] బాప్తిస్మపు నీటి క్రింద శరీరం మునిగియుండడం ఎంత క్షణభంగురమైనదైనా, క్రీస్తుతో పాతిపెట్టబడడంగా అది చిత్రింపబడింది.’’[1]

సూచనలు

[1]Everett F. Harrison, *The Expositor's Bible Commentary,* vol. 10, *Romans-Galatians,* gen. ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1976), 69.